ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

కాంగ్రెస్‌ను నమ్మే రోజులు పోయాయి..

గుడిహత్నూర్, నవంబర్ 27 : రైతులు కాంగ్రెస్ నాయకులను, ఆ ప్రభుత్వాన్ని నమ్మే రోజులు పోయాయి. మళ్లీ రైతులను నమ్మించి మోసం చేయాలని వస్తున్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు ఏనాడు 24 గంటలు కరెంట్ ఇద్దామన్న ఆలోచన చేయ లేదు. కనీసం రైతు చనిపోతే ఆ కుటుంబం ఎలా ఉంది అని మందలించిన వాళ్లె లేరు. కాంగ్రెసోళ్లకు ఎన్నికలు వచ్చినప్పుడే రైతులు గుర్తుకు వస్తరు. నా పాణం ఉన్నంత వరకు కరెంట్ విషయంలో కాంగ్రెస్‌ను నమ్మను. కాంగ్రెస్ వచ్చేది లేదు..నచ్చేది లేదు.. ఆగమైన కరెంటును ఎంతోమంచిగా సీఎం కేసీఆర్ చేసిండ్రు. ఇప్పుడు 24 గంటల కరెంట్ ఉంటుంది. సీఎం కేసీఆర్‌ను మరువలేను.

- గుకుగుండె జనార్దన్, రైతు,లింగాపూర్

రైతుల బతుకులు ఆగం చేసే కుట్ర..

సొనాల, నవంబర్ 27 : కాంగ్రెస్ పాలనలో పంటకు నీళ్లు పెట్టేందుకు కరెంట్ ఎప్పుడొస్తుందో తెలియక అరిగోస పడ్డం. పంటను కాపాడుకునేందుకు ఎన్ని ఆప సోపాలు పడ్డామో మాకు తెలుసు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇవ్వడం నయమైంది. రెండు పంటలకు సరి పడా నీరు అందుతుంది. రైతుల బాధ తెలిసిన వ్యక్తి కాబట్టే సీఎం కేసీఆర్ 24గంటల కరెంట్ ఇస్తుండు. కాంగ్రెసోళ్లు 3 గంటల కరెంట్ చాలంటే ఏడుగ పంటలు పండుతయి. రైతుల ఆగం కావాల్నా. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టు కోమంటున్నరు.. ఏడుగ తెచ్చేది.. కాంగ్రెసోళ్లు మళ్లీ రైతులను ఇబ్బంది పెట్టడం కాకపోతే ఇంకేంటి. రైతులు బీఆర్ఎస్‌కే మద్దతు నిలుస్తారు. **- తుల ప్రమోద్, రైతు, సొనాల**

కాంగ్రెస్‌ను నమ్ముకుంటే రైతులకు తిప్పలు తప్పవు..

సొనాల, నవంబర్ 27 : కాంగ్రెస్ పార్టీ వచ్చేది లేదు.. నచ్చేది లేదు.. ఆ పార్టీని నమ్ముకుంటే రైతులకు తిప్పలు తప్పవు. అద్దుతంగా సాగుతున్న ధరణిని రద్దు చేస్తామని చెప్పుడేంది. వాళ్లను రైతులు ఆదరించరు. ధరణితో ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలకు పరిష్కారం లభించింది. భూముల వివరాలు ఆన్‌లైన్‌లో భద్రంగా ఉన్నాయి. గతంలో మాదిరి కొలుదారు చట్టం, పట్వారీ వ్యవస్థ తీసుకువస్తే పైరవీకారుల చేతిలో అవస్థలు పడాల్సిందే. ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తే రైతులకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. రైతుల బాగు పట్టించుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్. రైతులమంతా కేసీఆర్ వెంటే ఉంటాం. **-దేవీరావ్, రైతు, సొనాల**

గుంట భూమి కూడా తేడా రాదు..

ఉట్నూర్ రూరల్, నవంబర్ 27: కంప్యూటర్ల ధరణిలో భూమి ఆన్‌లైన్ చేసినందుకు భద్రంగా ఉంది. ఒక్క గుంట కూడా తేడారాలేదు. ఎప్పటిక ప్పుడు కంప్యూటర్ ఎక్కించి పాలు భాగాలు పంచి ఇస్తే అందరికీ సరిగ్గా భూమి వచ్చింది. రైతుబంధు గట్ట అందరికీ వస్తుంది. అదే పాత పద్ధతైతే రికార్డుల్లో పేర్లు మార్చనింకె ఎన్ని నెలలు తిరుగు తుంటిమో.లెక్కలు సరిగ్గా చేయకుండా ఒకరికి ఎక్కువ, ఒక రికి తక్కువ భూమి ఇచ్చి పట్వారీలు ఆడించే ఆట.. పాడిందే పాట.. ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. ఆన్‌లైన్‌లో భూమి భద్రంగా ఉంటుంది. మనకే తెల్వ కుండా ఏమీ చేయనింకె లేకుండా పోయింది. లేకపోతే ఎవరు చెబితే వాళ్లు ఇష్టమొచ్చినట్లు రికార్డుల్లో పేర్లు మార్చి ఊకె సతాయించి పైసలు తింటుండ్రి. పైరవీ కార్లకు, పట్వారీకి, ఆఫీసర్లకు ఎన్ని పైసలిచ్చినా పట్టా బుక్కు రాకుండె. ఇప్పుడు ఒక వేలి ముద్ర పెడితే చాలు గంటలోపే మన పేరు మీద భూమి మారి పోతుంది. ఇటి కాడికి పట్టా పుస్తకం వస్తుంది. అప్పట్ల ఆపాసు పుస్తకం ఇయ్యనింకె కూడా లంచం ఇయ్యాల్సి ఉంటుండె. సీఎం కేసీఆర్ పుణ్యంతో రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంట్‌తో మంచిగుంటున్నం. ధరణి గిట్ట తీసేస్తే మళ్ల పట్వారీల దోపిడీ వ్యవస్థ వచ్చి పడ్తది. అప్పట్ల ఐదేండ్ల కోసారి కూడా రికార్డులు చూసు కునేటోళ్లం కాదు. ఇప్పుడు ఎప్పుడు పడితే అప్పుడు మీ సేవకు పోయి భూమికి సంబంధించిన మొత్తం వివరాలు తెల్సుకోవచ్చు. ధరణితో ఎలాంటి సమస్య లేవు . కట్టా కాలం కూడా లేదు. సీఎం కేసీఆర్ ముందు మూపురా తీసు కొచ్చిన ధరణి రైతుల పాలిట వరం. రైతులందరూ ఆలోచించి ఈసారి కూడా కేసీఆర్ సార్‌నే గెలిపి య్యాలె. అప్పుడే రైతులు బాగుంటారు.

-గొడిపెల్లి మల్లేశ్, రైతు, గంగన్నపేట్, ఉట్నూర్ మండలం

దశాబ్దాల రాజ్యమస్తుది..

గుడిహత్నూర్, నవంబర్ 27 : కాంగ్రెస్ ధరణి తీస్తరట. అది జరిగితే మళ్లీ దళారుల రాజ్యం వస్తది. భూముల వివరాలు రికార్డుల్లో ఇష్టమొచ్చినట్లు మారుస్తారు. భూతగాదాలు ఎక్కువవుతాయి. (ప్రతి ఒక్కరి భూమి భద్రత ఉండడానికి సీఎం కేసీఆర్ ధరణి తీసుకొచ్చారు. సక్కగా ఉన్న తొలగిస్తామని చెబుతున్నా కాంగ్రెస్‌ను ఓటు ద్వారా బుద్ధి చెప్పాలి. రైతులకు మేలు చేస్తున్న బీఆర్ఎస్‌కు అండగా ఉంటాం. **- బలవంత్‌రావ్, రైతు, గుడిహత్నూర్**

మూడు గంటలతో పంటలెలా?

10 హెచ్‌పీ మోటర్లు పెడితే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవా?

- కాంగ్రెస్‌పైనే రైతుల మండిపాటు
- ఆ పార్టీని నమ్మి కష్టాలు కొనితెచ్చుకోలేమని స్పష్టం
- సీఎం కేసీఆర్ వెంటే నడుస్తామని అభిప్రాయం

కాంగ్రెస్ పార్టీ ఇస్తామంటున్న మూడు గంటల కరెంటుతో పంటలెలా పండుతయని రైతులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరెంటుకోసం ముప్పతిప్పలు పడ్డామని, అహ్మల్లశలు కష్టపడే సాగు చేసిన పంటలు చేతికివచ్చే దశలో కరెంటు లేక ఎండిపోయేవని గుర్తు చేసుకొని బాధపడుతున్నారు. టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి 3 గంటలు కరెంటు సరిపోతుందని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని చెప్పడం రైతులను మోసం చేయడమేనని మండిపడుతున్నారు. 10 హెచ్‌పీ మోటార్ల వల్ల ఓవర్‌లోడ్ పడి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడమే కాకుండా భూగర్భ జలాలు అడుగంటిపోతాయని, పంటలకు నీరు అందించలేని దుస్థితి వస్తుందని చెబుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంటును అందిస్తున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వ్యవసాయాన్ని పండుగలా మార్చారని కొనియాడుతున్నారు. కాంగ్రెస్‌ను నమ్మి తిరిగి కరెంటు కష్టాలను కొని తెచ్చుకునే పరిస్థితుల్లో లేమని, రైతుబిడ్డ కేసీఆర్ వెంటే నడుస్తామని స్పష్టం చేస్తున్నారు.

- ఆదిలాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)

మూడు గంటల కరెంటు ఎవరి కోసం..

ఉట్నూర్ రూరల్, నవంబర్ 27 : తెలంగాణ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి సీఎం కేసీఆరు 24 గంటలపాటు రైతులకు ఉచితంగా కరెంటు ఇస్తున్నరు. కానీ కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటు సరిపోతదని అంటున్నరు. ఆ మూడు గంటలతోటి ఎంత పాలం పార్తదో వాళ్లే చెప్పాలే. మూడు గంటలు కాదు.. వాళ్ల పార్టీదే మూన్నాళ్ల ముచ్చట. మూడు గంటల కరెంటుతో ఎవ్వసం బండు చేసుకోవాలే. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన కరెంటుతో ఎన్నో తిప్పలుపడ్డం. కరెంటు కోసం మోటర్ల దగ్గర పండుకొని రాత్రి, పగలు కావలాకాస్తూ నీరు పెట్టుకున్నం. ఈ ప్రభుత్వం వచ్చినంక ఈ తొమ్మిదేండ్లు ఎలాంటి ఇబ్బందుల్లే కుండా పంటలు పండిస్తున్నం. రైతులందరూ సంతోషంగా ఉన్నరు. మూడు గంటల ప్రభుత్వాలు మాకద్దు. రైతులకు కష్టాలు తీర్చే కేసీఆర్ ప్రభుత్వానికే మద్దతిస్తాం. **- బండి శివయ్య, రైతు, లక్కారం**

కాంగ్రెస్‌ను బంగాఖాతంలో వేస్తాం

- ఓటుతో తగిన గుణపాఠం చెబుతాం
- కాంగ్రెస్‌ను బంగాఖాతంలో వేస్తాం
- హస్తం తీరుపై అన్నదాతల ఆగ్రహం

ధరణి రద్దు పేరిట బెదిరింపులా?

అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు

ఉమ్మడి రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉన్న వ్యవసాయ రంగాన్ని ప్రత్యేక రాష్ట్రం పర్డదీన తర్వాత తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా అభివృద్ధి చేసిందని, బీఆర్ఎస్‌తోనే రైతులకు అన్ని విధాలా మేలు జరుగుతుందని అన్నదాతలు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పాలనలో భూములు ఎవరి పేరిట మారుతున్నాయో కూడా తెలియని పరిస్థితి ఉండేదని, తమకు తెలియకుండానే భూముల అమ్మకాలు, కొనుగోళ్లు జరిగేవని మండిపడుతున్నారు. పట్వారీ వ్యవస్థను తిరిగి అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తున్నదని, ఇందులో భాగంగానే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని హస్తం పార్టీ నాయకులు తమను బెదిరింపులకు గురిచేస్తున్నారని, ఓటుతో తగిన గుణపాఠం చెబుతామంటున్నారు. కాంగ్రెస్ నాయకుల మాటల నమ్మే పరిస్థితి లేదని, వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. అదే సీఎం కేసీఆర్ భూముల వివరాలను సచివేసి ధరణిపోర్టల్‌లో పకడ్బందీగా పొందుపర్చారని, రైతులు తమ భూ రికార్డులను సెల్‌ఫోన్ సాయంతో అరచేతిలో చూసుకునే అవకాశం కలిగించిందంటున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలతో పదేపదే సంతోషంగా ఉన్నామని, ధరణిపోర్టల్‌ను రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్ పార్టీని బంగాఖాతంలో కలుపుతామని వారంతా స్పష్టం చేస్తున్నారు.

- ఆదిలాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)

ధరణిని తీసేస్తే మళ్లీ పాత వ్యవస్థ..

సొనాల, నవంబర్ 27 : ధరణిని తీసేస్తే మళ్లీ పాత వ్యవస్థ వస్తుంది. పట్టాల కోసం పట్వారీ, గిద్దావరి, తహసీల్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే. కార్యాలయాల్లో కూడా అధికారులు రైతు లకు అందుబాటులో ఉండరు. ఒకరి భూమి ఇంకొక్కరి పేరు మీద ఎక్కింది కిరికిరి పెట్టి పైసలు గుంజుతారు. ధరణి వచ్చిన తర్వాత ఇబ్బందులు తప్పాయి. అరగంటలోనే పట్టా మార్పిడి, జరిగి పట్టదారు పాసు పుస్తకంలోకి ఎక్కు తుంది. ఇంత మంచిగా ఉన్న ధరణిని తీసేస్తే రైతులకు ఇబ్బందులు తప్పవు. రెవెన్యూ రికార్డుల విషయంలో రైతులు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ధరణిని తీసుకొచ్చారు. రైతులను ఆగం చేసేందుకే కాంగ్రెసోళ్లు ధర ణిని తీస్తామని చెబుతుండ్రు.

-గాజుల సుగుణాకర్, రైతు, సొనాల

ఇప్పుడు భూములు భద్రం..

ఇంద్రవెల్లి, నవంబర్ 27 : కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తోనే రైతుల భూములు పదిలంగా ఉన్నాయి. ఆన్‌లైన్‌లో పొందుపర్చడంతో రైతుల భూములకు భరోసా కలిగింది. కాంగ్రెసోళ్లు చెబుతున్నట్టు ధరణిని తీసేస్తే రైతులు రిజిస్ట్రేషన్ ఆఫీసుల చుట్టూ, వీఆర్వోలు, పట్వారీ వెంబడి తిరగాలే. అయినంక పని కాదు. ధరణితో రిజిస్ట్రేషన్ కాగానే ఇంటికే పాస్‌బుక్‌లు వస్తు న్నాయి. ధరణి వల్ల ప్రభుత్వం వేసే రైతుబంధు నేరుగా వారి ఖాతాలోనే పడుతుంది. ఇంత మంచి ధరణిని తీసేస్తమనడంతో రైతులు బాధపడుతుర్రు. ఎన్నో ఏండ్ల సమస్యకు ధరణితో మోక్షం లభించింది. అధికారుల చుట్టూ తిర గాల్సిన పరిస్థితి లేదు. **- కినక జగారిరావ్, రైతు, వాల్గొండా**

రాబంధులకిస్తే రావణ కాష్టమే..

బజార్‌హత్నూర్, నవంబర్ 27 : తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చాడు. ఇప్పటికే రికార్డులు పూర్తి చేశారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రికార్డుల్లో లేని భూములు కబలడవు. ప్రభుత్వ ఆలయాల భూములు మటాష్. కాంగ్రెస్ హయాంలో ఎన్నో భూములు కబ్జాకు గురయ్యాయి. వాళ్ల అనుచరులు భూ బకాసురులుగా మారి, న్యాయంగా ఉన్న పట్టాదారులకు భూమి చెందకుండా చేసింద్రు. ఆధారాలు లేకుండా ఉంటే ఆ భూములు కబ్జాకు గురయ్యాయి. రాబంధులకిస్తే తెలంగాణ రావణ కాష్టమే. ధరణి తీసేస్తే కోర్టుల్లో భూతగాదాల కేసుల సంఖ్య పెరుగుతుంది.

- చిట్యాల శరత్‌కృష్ణ, యువ రైతు, బజార్‌హత్నూర్

ధరణితోనే రైతుల భూములకు రక్షణ..

ఇంద్రవెల్లి, నవంబర్ 27 : ధరణి తోనే రైతుల భూములకు రక్షణ ఉంది. గతంలో పాలాన్ని పట్టా పాస్‌బుక్ చేయించుకోవాలంటే ఇబ్బందిగా ఉండేది. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన ధరణితో భూములకు పాసుబుక్‌లు చేయించు కోవడం రూపాయి ఖర్చు లేకుండా సులభతరంగా మారింది. పాస్‌బుక్ రావడంతోనే రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు వస్తున్నాయి. ఇంత మంచి విధానాన్ని ఎత్తేస్తామంటూ కాంగ్రెస్ నాయకులు పిచ్చి మాటలు మాట్లాడుతున్నరు. ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతా.

- కనక హనుమంతరావ్, రైతు, తుమ్మగూడ, ఇంద్రవెల్లి మండలం

ఆ కరెంట్ ఎవుసానికి సరిపోదు..

ఇంద్రవెల్లి, నవంబర్ 27 : కాంగ్రెస్ ఇస్తామన్న 3 గంటల కరెంట్ వ్యవసాయానికి సరిపోదు. 3 గంటలతో మూల కూడ తడవదు. రైతులు 10హెచ్‌పీ మోటార్లు కొనాలంటే లక్ష రూపాయలకు పైగా ఖర్చు అవుతుంది. మళ్లీ అప్పుల పాలు కావాల్సిందే. ఒకప్పుడు కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోసం ఎన్నో కష్టాలు పడ్డాం. ఇప్పుడు సీఎం కేసీఆర్ 24 గంటలు కరెంట్ ఇవ్వడంతో మా వ్యవసాయ భూములో అన్ని రకాల పంటలు సాగు చేస్తున్నాం. 3 గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెసోడు మాకొద్దు. బీఆర్ఎస్ ప్రభుత్వమే మాకు కావాలి.

- కోరెంగా సుంగుపటేల్, రైతు, లక్కుగూడ గ్రామం, ఇంద్రవెల్లి మండలం

కాంగెరస్‌ను నమ్మే పరిస్థితిలేదు..

ఇంద్రవెల్లి, నవంబర్ 27 : కాంగ్రెస్ ఇస్తామన్న మూడు గంటల కరెంట్‌తో పంటలు పండించడం కష్టమే. మళ్లా పాత రోజులత్తయ్. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంట్‌తో భూముల్తో అన్ని రకాల పంటలు సాగు చేస్తున్నాం. రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసింది. రైతులను పట్టించుకోని పార్టీలను ఎవరూ నమ్మేస్థితిలో లేరు. కరెంట్ ఉండదంతో యాసంగిలో రైతులు అన్ని రకాల పంటలు సాగు చేస్తున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రైతులను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని నమ్మడం లేదు.

- పడ్వాల్ గోపాల్‌సింగ్, రైతు, అందునాయక్‌తండా, ఇంద్రవెల్లి

వాళ్లద్దు.. వాళ్ల కరెంటద్దు..

బజార్‌హత్నూర్, నవంబర్ 27 : నేను చాలా ఏండ్ల నుంచే ఎవ్వసం చేస్తున్న ఎనకకు పొద్దంత పని ఇడిసి పెట్టుకొని కరెంటే ఎప్పుడు వస్తదా అని ఎదురుచూసేది. అచ్చిన కరెంట్ అరగంటకోసారి టిప్పుయేది. గలుమ పారే వరకు మళ్లీ పోయేది. తడిసిన మడి మల్ల తడిసేది. గిట్ట కాలం ఎల్ల దీసుకుంటూ వచ్చినం. సీఎం కేసీఆర్ అయినంక 24 గంటల కరెంట్ ఇత్తాండు. మాలాంటి రైతుల కష్టాలను తీర్చిండు. ఎప్పుడు అవసరం ఉంటే మోటారు వద్దకు వెళ్లి బాలు వేసి నీళ్లు పెట్టుకుంటున్నాం. ఇంతకన్న మాకు ఏమి అవసరం లేదు. మళ్లీ కేసీఆర్ సీఎం కావాలి. కాంగ్రెస్ వస్తే మళ్లీ ఎనకటి కాలం వస్తది.వాడద్దు...వాని కరెంట్ వద్దు..ఇప్పుడే మంచిగంది. **- కొంగర్ల ప్రభులింగు, రైతు, బజార్‌హత్నూర్**

కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలే..

ఉట్నూర్ రూరల్, నవంబర్ 27 : కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంటు కష్టాలు మొదలైతయ్. గతంల పంటలను కాపాడుకునేందుకు రాత్రీపగలు, చలిలో మోటర్ల దగ్గర పడుకొని నీరందిస్తే సగం తడిసేది, సగం ఎండేది. అలాంటి రోజులు మాకద్దు. మళ్లా ఆ బాధలు మాకద్దు. తెలంగాణ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కేసీఆర్ 24 గంటలు రైతులకు ఉచితంగా కరెంటు ఇస్తున్నడు. కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంటు రైతులకు ఇస్తాం అంటున్నరు. అలాంటి వారికి ఓటెయ్యం. ఈ ప్రభుత్వం వచ్చినాక రైతులందరూ రెండు పంటలు పండిస్తూ సంతోషంగా ఉన్నరు. రైతుకు మెలు చేసుగోళ్లను మేమెందుకు మర్చిపోతాం. **- కరాడి పెద్దులు, రైతు, లక్కారం**